# మానవ ప్రత్యుత్పత్తి వ్యవస్థ

1. ముష్కం మానవ _____ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఉండే నిర్మాణం.
2. ముష్కాలు _____ అనే పురుషలైంగిక హార్మోన్‌లను ఉత్పత్తి చేస్తాయి.
3. ముష్కంలో ఉండే అనేక నాళికలను _____ అంటారు.
4. శుక్రోత్పాదక నాళికల లోపలి తలాన్ని ఆవరించి ఉన్న ఉపకళ కణజాలాన్ని _____ అంటారు.
5. శుక్రోత్పాదక నాళికల నుంచి శుక్ర కణాలు మొదట _____ లోకి ప్రవేశిస్తాయి.
6. శుక్ర కణానికి ఉండే ఏక్రోసోమ్ _____ చర్యలో తోడ్పడుతుంది.
7. మానవ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో శుక్రకణాలు తాత్కాలికంగా _____ లో నిలువ ఉంటాయి.
8. పౌరుష గ్రంధి మానవ _____ వ్యవస్థలో ఒక అనుబంధ గ్రంధి.
9. శుక్ర కణాలు చలించడానికి కావలసిన శక్తిని _____ ఉత్పత్తి చేస్తుంది.
10. శుక్ర కణాలు స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో _____ గంటలు సజీవంగా ఉంటాయి.
11. అండకోశంలో ఉండే అనేక సంచివంటి నిర్మాణాలను _____ లేక _____ అంటారు.
12. స్త్రీలలో అండం _____ నుంచి ఏర్పడుతుంది.
13. పగిలిన పుటికను _____ అంటారు.
14. కార్పస్‌లూటియమ్ _____ , _____ హార్మోన్‌లను ఉత్పత్తి చేస్తుంది.
15. ఫోలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ ఉత్పత్తి చేసే నిర్మాణం _____.
16. ల్యూటినైజింగ్ హార్మోన్ ఉత్పత్తి చేసే నిర్మాణం _____.
17. పుటిక నుంచి విడుదలైన అండం _____ లోకి ప్రవేశిస్తుంది.
18. స్త్రీలలో ఒక సారి విడుదలయ్యే అండాల సంఖ్య _____.
19. గ్రాఫియన్ పుటిక నుంచి అండం విడుదలవటాన్ని _____ అంటారు.
20. స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో జరిగే మార్పుల చక్రాన్ని _____ అంటారు.
21. రుతు చక్రాన్ని అదుపుచేసే హార్మోన్‌లు _____ పూర్వ లంబిక నుంచి ఉత్పత్తి అవుతాయి.
22. రుతుచక్రం _____ దశలో పుటిక బద్ధలై _____ ను విడుదల చేస్తుంది.
23. స్త్రీలలో అండోత్సర్గం సాధారణంగా _____ రోజుల కొకసారి జరుగుతుంది.
24. భ్రూణం, గర్భాశయ కుడ్యానికి _____ ద్వారా అంటి పెట్టుకుంటుంది.
25. మూడోనెల గర్భధారణ నుంచి పిండాన్ని _____ అంటారు.
26. ప్రతి స్థాపనలో పిండం _____ కుడ్యానికి అంటిపెట్టుకుంటుంది.
27. అభివృద్ధి దశల్లో మానవ పిండంలోని కణాలు _____ , _____ పొరలుగా ప్రత్యేకత చెందుతాయి.
28. పిండం కణవృద్ధి కోసం _____ కణ విభజన పద్ధతిని అవలంభిస్తుంది.

SAKSHI

29. పుటిక పెరుగుదలను ప్రోత్సహించే హార్మోన్ _____.
30. పిండానికి పోషక పదార్థాలను అందచేయటంలో, పిండం నుంచి విసర్జన పదార్థాలను తీసివేయటంలో సహాయపడే పొర_____.
31. _____ , _____ యాంత్రిక అఘాతాల నుంచి పిండానికి రక్షణనిస్తాయి.
32. సుమారు _____ వారం నాటికి పిండం లైంగికత్వం నిర్ధారణ జరుగుతుంది.
33. గర్భధారణ జరిగిన సుమారు _____ వారంలో జరాయువు ఏర్పడుతుంది.
34. స్త్రీలలో గర్భవతి కాలం సుమారు _____ వారాలు.
35. భారత ప్రభుత్వం బాల్య వివాహాల నివారణ చట్టం _____ సంవత్సరంలో ప్రవేశ పెట్టింది.
36. పుటిక పగలడాన్ని, తర్వాత అది కార్పస్ టూటియమ్‌గా మారడాన్ని ప్రోత్సహించే హార్మోన్ _____.

## జవాబులు

1. పురుష; 2. టెస్టోస్టిరాన్; 3. శుక్రోత్పాదక నాళికలు; 4. జననోపకళ; 5. శుక్రనాళిక; 6. ప్రత్యుత్పత్తి; 7. ఎపిడిడిమిస్; 8. పురుష ప్రత్యుత్పత్తి; 9. మైటో కాండ్రియా; 10. 24 నుండి 72; 11. స్త్రీ బీజ కోశాలు, అండకోశాలు; 12. అండమాతృకణం; 13. కార్పస్ లూటియమ్; 14. ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్; 15. పీయూ షగ్రంథి పూర్వలంబిక; 16. పీయూషగ్రంథి పూర్వలం భిక; 17. ఫాలోపియన్ ట్యూబ్; 18. ఒకటి; 19. అండో త్సర్గం; 20. రుతుచక్రం; 21. పీయూషగ్రంథి పూర్వలం బిక; 22. ప్రోలిఫిరేటివ్, అండాన్ని; 23. 28; 24. జరా యువు; 25. భ్రూణం; 26. గర్భాశయ; 27. బహిస్త్వ చం, మధ్యస్త్వచం, అంతస్త్వచం; 28. సమ; 29. ఫోలి కల్, స్టిమ్యులేటింగ్ హార్మోన్; 30. పరాయువు; 31. ఉల్బం, ఉల్బక ద్రవం; 32. ఆరో; 33. పన్నెండో; 34. 40 వారాలు; 35. 1978; 36. ల్యుటినైజింగ్ హార్మోన్.